TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ సంపుటి : 1 సంచిక : 52 శుక్రవారం, సెప్టెంబర్ 04, 2026 , పేజీలు - 4 వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR VOLUME : 1 ISSUE: 52 04-09-2026 (FRIDAY) PAGES: 4 RS : 5/-

### హైకమాండ్‌ను రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి

# నన్ను బర్తరఫ్ చేయించారు

- రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదని వివరణ
- అధిష్ఠానానికి ఇచ్చిన లేఖను మీడియాకు ఇచ్చిన కొండా సురేఖ



**హైదరాబాద్ :**మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలన్న నిర్ణయంపై కొండా సురేఖ స్పందించారు. తనని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని ఖండించారు. నిర్ణయానికి ముందు తన వివరణ తీసుకోవాల్సిందని తెలిపారు. తన కుమార్తె వ్యాఖ్యలకు తననెలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని, ఆమె వ్యాఖ్యలు ఆమెవేనని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి పట్టుబట్టి : ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు.తన మీద, తన మాజీ ఓఎస్‌డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు."సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదువులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానక రంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకో లేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉంది" – కొండా సురేఖమంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్‌డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు.

### భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి

# కొత్త అవకాశాలు



**న్యూ ఢిల్లీ :**ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్న వేళ భారత్, బెల్జియం ద్వైపాక్షిక సంబంధాలను మరింత వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య గురువారం విస్తృత చర్చలు జరిగాయి. అందు లో వాణిజ్యం, రక్షణ, కీలక ఖనిజాలు, క్లీన్ ఎనర్జీ, అధునాతన సాంకేతికత వంటి అంశాల పై ప్రధానంగా చర్చించారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశం లో ప్రధాని మోదీ ప్రపంచ పరిస్థితులు, భారత్ ఆర్థిక ప్రగతి, శాంతి–భద్రత వంటి అంశాలపై మాట్లా డారు. ప్రస్తుతం ప్రపంచం తీవ్ర మార్పులు, అనిశ్చితి తో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని అన్నారు. ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అంతర్జాతీయ పరిణామాల ప్రభావం పడుతోం దని మోదీ పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగు తున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ వృద్ధి కొనసాగడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతి ఇప్పుడు ప్రపంచానికి విశ్వాసాన్ని కలిగించడంతో పాటు కొత్త అవకాశాలకు దారితీస్తోందని మోదీ అన్నారు.

### తెలంగాణ రైతాంగానికి

# నీళ్లు ఇవ్వరా?



**మిర్యాలగూడ:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఫోన్ చేస్తే ఆటోలో యూరియా వచ్చేదని, కాంగ్రెస్ పాలనలో మాత్రం యూరియా కోసం రైతులు తమ చెప్పులను లైన్లలో పెట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. నల్లగొండ జిల్లాకు దరిద్రాన్ని తెచ్చుకుని నెత్తిన పెట్టుకున్నా మని. రక్తం రుచి మరిగిన కాంగ్రెస్ రాక్షస పులిని తెచ్చుకున్నా మంటూ ఘాటు వ్యాఖ్య లు చేశారు. మిర్యాలగూడలో కేటీఆర్ (గురువారం) పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులపై తీవ్ర విమర్శలు గుప్పించారు.నాగార్జునసాగర్‌లో నీళ్లు ఉన్నప్పటికీ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రు లు శనిలాదాపురించారని కేటీఆర్ ధ్వజమె త్తారు. తెలంగాణ రైతుల కళ్లల్లో నీళు తెప్పి ంచిన 'నీళ్ల మంత్రి' ఉత్తమ్ కుమార్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఈ సం దర్భంగా ఎస్–ఎల్‌బీసీ సొరంగం ప్రమాద ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలనూ కేటీఆర్ ప్రస్తావించారు. సొరంగంలో 'వాటర్‌లో నీళ్లు కలిశాయి' అంటూ మంత్రి మాట్లాడారని.. అసలు ఆయన 'క్వార్టర్‌లో నీళ్లు కలిశాయో ఏమో' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నీళ్ల కోసం రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే వారిని గెదుముతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వ్యవహారం కూడా అందుకు భిన్నంగా లేదని విమర్శించారు.

### యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే



**బిహార్:**బిహార్‌లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలు, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. ఆందోళనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టారు. యువత గొంతును అణచివేసే ఏ ప్రభుత్వమైనా చివరికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని బీజేపీని ఉద్దేశించి హెచ్చరించారు. పరీక్షల్లో అక్రమాలు, నియామక ప్రక్రియలో పారదర్శకత కోరుతూ పోలీసుల చర్యలను ఎదుర్కొన్న బిహార్ విద్యార్థులు, యువతను రాహుల్‌గాంధీ కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభించిన

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:**
సైదాబాద్ స్టీల్ ఫ్లైఓవర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (గురువారం) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం స్టీల్ బ్రిడ్జికి సంబంధి ంచిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లైఓవర్ వివరాలను ముఖ్యమంత్రికి జీహెచ్‌ఎంసీ అధికారులు వివరించారు. దీని ప్రారంభంతో గ్రేటర్ హైదరాబాద్‌లో మరో భారీ వంతెన అందుబాటులోకి వచ్చినట్లైంది.భాగ్య నగరంలో ఇప్పటికే అతి పొడవైన స్టీల్ వంతెన 2.3 కిలోమీటర్ల పొడవుతో ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ వరకు ఉంది. తాజాగా సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని 3.32 కి.మీ.ల పొడవుతో రూ.620 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఈ వంతెన చంచల్‌గూడ జైలు నుంచి సంతోష్ నగర్‌లోని యాదగిరి థియేటర్ వరకు ఉంది. కాగా, వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నాలుగు లేన్ల ఈ బ్రిడ్జి నిర్మాణానికి 2020లో శంకుస్థాపన జరిగింది.ఈ వంతెన అందుబా టులోకి రావడంతో నల్లగొండ ఎక్స్ రోడ్డు నుంచి ఒవైసీ ఆస్పత్రి జంక్షన్ వరకు 5 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం లభించింది. కాగా, ప్రస్తుతం ఈ మార్గంలో ప్రయాణించేందుకు 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతోంది. తాజాగా బ్రిడ్జి ప్రారంభంతో నగరవాసులకు ప్రయాణం సులభం కానుంది.

### కొండా సురేఖ వివాదంపై స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్ :**తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. ఈ విషయంలో పార్టీ అధి ష్ఠానం తీసుకునే నిర్ణయమే అంతిమమని, దానికి అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.మునుగోడులో పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో పాల్గొన్న అనంతరం రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. "కొండా సురేఖ కు సంబంధించిన పూర్తి నివేదిక హైకమాండ్ వద్ద ఉంది. పార్టీ తీసుకునే నిర్ణయానికి ఆమె కట్టుబ డి ఉండాలి" అని ఆయన వ్యాఖ్యానిం ారు. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ, పునర్వ్యవ స్థీకరణ వంటి అంశాలను కాంగ్రెస్ అధిష్ఠానమే పర్యవేక్షిస్తుందని తెలిపారు.గత పదేళ్లుగా బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడిన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయడమే తన ప్రధాన కర్తవ్యమని రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. సంక్షేమం పైనే ఉందని పేర్కొ న్నారు. మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్‌కు లేఖ రాశారన్న వార్తల నేపథ్యంలో ఈప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### అమరావతి సంగమం నిర్మాణానికి

# రూ.759.79 కోట్లు



**అమరావతి,:** 31 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి సచివాల యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ మీటింగ్‌లో రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులు, మత్స్యకారులు, అమరావతి, సాగు నీరు, విద్యుత్, పారిశ్రామిక రంగాలకు సంబ ంధించిన కీలక ప్రతిపాదనలకు ఆమోదం లభించింది.అలాగే రైతులకు ఆర్థిక చేయూతపై కేబినెట్‌లో కీలక ప్రతిపాదనలు జరిగాయి. తోతాపురి మామిడికి మద్దతు ధర కోసం మార్క్‌ఫెడ్‌కు రూ.281 కోట్ల నిధులు సమకూర్చుకునే ప్రతిపాదన, పొగాకు రైతులకు ఐదీ ద్వారా రూ.94 కోట్ల ఆర్థిక సాయం అంశాలు కేబినెట్ ముందుకు వచ్చాయి. మత్స్యరంగాన్ని ప్రోత్సహించేలా రిజర్వాయర్ కేజ్ కల్చర్ పాలసీ–2026 ముసాయిదాకు ఆమోదం తెలిపింది.'అమరావతి సంగమం' నిర్మాణానికి రూ.759 కోట్ల 79 లక్షల పరిపాలనా అనుమతి ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల స్థానంలో బీటీ రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనపైనా చర్చ జరిగింది. అమరావతి రైల్వే కనెక్టివిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శాఖమూరులో స్టేట్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, గుడ్ గవర్నెన్స్ సంస్థలతో 'అమరావతి సంగమం' నిర్మాణం చేపట్టనున్నారు. సాగునీరు, వరద పునరుద్ధరణకు సంబంధించి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 78 పనులకు రూ.6 కోట్ల24 లక్షలకు పైగా పరిపాలనా ఆమోదం, వ్యయానికి అనుమతిపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

### బీసీ మహిళ కాబట్టే

# వేటు వేశారు



**హైదరాబాద్ :**తెలంగాణ కేబినెట్ నుంచి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలనే అంశంపై ప్రతిపక్ష బీఆర్‌ఎస్ నాయకత్వం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఒక బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలిగించాల నుకోవడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనకు నిరసనగా నారాయణపేట జిల్లా కోస్గిలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన 'బీఆర్‌ఎస్ రైతు గర్జన' సభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు నిత్యం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా బహిరంగంగానే మాట్లాడుతున్నారని, కానీ కేవలం ఓ బీసీ మహిళా నాయకురాలిని మాత్రమే లక్ష్యంగా చేసుకుని పదవి నుంచి తొలగించడం కాంగ్రెస్ వైఖరికి అద్దంపడుతోందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. సొంత పార్టీ మంత్రుల్లో కొందరికి ఒక న్యాయం, కొండా సురేఖకు మరొక న్యాయమా? అని నిలదీశారు. మాత్రం ఇంత కఠినంగా వ్యవహరించడం వెనుక బీసీ వ్యతిరేక ధోరణి ఉందని ధ్వజమెత్తారు.

## చేవెళ్ల శ్రీ సాయి చైతన్య హై స్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఆదాబ్ సైబరాబాద్, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్ లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. నర్సరీ నుండి యూకేజీ చదువుతున్న విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమికి సందర్భంగా వివిధ వేషధారణలో చూడ ముచ్చటగా ముస్తాబయ్యారు. యూకేజీ చదువుతున్న విద్యార్థి బి.చరణ్ తేజ ఉట్టి కార్యక్రమంలో పాల్గొని తోటి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఉట్టి కొట్టి స్కూల్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, యాజమాన్యం తో శభాష్ అనిపించుకున్నారు. మా స్కూల్ లో జరిగే ప్రతి పండుగకు విద్యార్థులు తప్పకుండా ప్రతిభ కనబరుస్తారని ప్రిన్సిపల్ నరసింహారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

## తెలుగు దేశం పార్టీ జాతీయ స్థాయిలో బలపడుతుంది తిరిగి రండి చేరండి

**- దేవా నాయక్ తెలుగు దేశం పార్టీ ములుగు జిల్లా నాయకులు**



**ఆదాబ్ సైబరాబాద్, ములుగు :** రాష్ట్రంలో మూడు రంగుల పచ్చ పార్టీ ఓడ నేపాల్ బీభత్సవంలో కొట్టుకు పోవడానికి సిద్ధం గా ఉన్నది పచ్చ పార్టీ నేతలు చంద్రబాబు నాయుడుకి రాఖి కట్టి ఆశీస్సులు పొంది పచ్చ రంగు మారి పసుపు రంగు వేసుకోవడానికి తహ తహలాడుతున్నారు అందుకే మొన్న రాఖి కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. పచ్చ రంగు పార్టీలోనికి వెళ్లిన తెలుగు దేశం అభిమానులు తిరిగి మన పసుపు రంగు గూటికి చేరండి మోడీ చంద్రబాబు మనలను కంటికి రెప్పలా కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నారు మూడు రంగుల పచ్చ పార్టీకి భవిషత్తు లేదని గుర్తించండి పెద్దలు వేస్తున్న అడుగులను కూడా గమనించండి తెలంగాణలో కూడా టిడిపితో పాటు పవన్ కళ్యాణ్ రాజకీయాలు మొదలు పెట్టారు రాష్ట్ర అధ్యక్షులను రాష్ట్ర కమిటినీ రేపు జరుగ బోయే ఎమ్మెల్సీ అభ్యర్థులను కూడా బరిలో దింపారు వెంటనే చేరండి వెనుక బడితే వెనుక లైనులో నిల్చో వాల్సి వస్తుందని గమనించండి త్వర పడండి ముందు వరుసలో నిలవండి అని ములుగు జిల్లా తెలుగు దేశం నాయకులు టిడిపి పూర్వ నేతలను కార్యకర్తలకు పిలుపునిస్తున్నారు.

## పల్లవి కిడ్జ్ స్కూల్ - విద్యతో పాటు విలువలు

**- ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు**




**ఆదాబ్ సైబరాబాద్, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని భక్తి, ఆనందం, సంప్రదాయాల మేళవింపుతో పల్లవి కిడ్జ్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ , రాధ వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుకల్లో స్కూల్ డైరెక్టర్స్ శ్రీకాంత్ , క్రాంతి , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావాలను పరిచయం చేస్తూ నిర్వహించిన ఈ వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో, ఎంతో వైభవంగా సాగాయి. శ్రీకృష్ణుడి బాల్య లీలలను తలపిస్తూ చిన్నారుల సందడి...

భక్తి భావంతో ఉపాధ్యాయుల భాగస్వామ్యం అందరి సమిష్టి కృషితో పల్లవి కిడ్జ్‌లో కృష్ణాష్టమి వేడుకలు మరపురాని వేడుకగా నిలిచాయని స్కూల్ యజమాన్యం అన్నారు.

## చలో ఐటిడిఏ ఏటూరునాగారం

**- సెప్టెంబర్ 7న జరిగే ఆదివాసీ మార్చ్ ని విజేయవంతం చేస్తామని**

**- ములుగు జిల్లా గోవిందరావుపేట**

**- మండలంలో కరపత్రం పోస్టర్ ఆవిష్కరణ**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు :** తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరగట్ల లక్ష్మణ్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం కోటేశ్వరరావు, మండలం అధ్యక్షులు వంక సాంబయ్య ఆధ్వర్యంలో చలో ఏటూరు నాగారం ఐటిడిఏ ఆదివాసీ మార్చ్ కి సిద్ధం అంటున్న గోవిందరావుపేట మండలంలోని బస్సాపూర్ గ్రామంలో చలో ఎటునాగారం వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినదిలంబాడిల వల్ల ఆదివాసీ సమాజం అన్నీ విధాల నష్టపోతు న్నామన్నారు వెంటనే లంబాడిలను ర్ జాబితానుండి తొలగించాలన్నారుఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు ఏఎస్యు నాయకులు గ్రామ పెద్దలు
మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

**- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న**

**- న్యాయ సేవాధికార సంస్థ**

**ఆదాబ్ సైబరాబాద్, కుషాయిగూడ:** కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులకు త్వరితగతిన పరిష్కారం లభించేలా సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు తెలిపారు. ఈ మేరకు గురువారం కుషాయిగూడలో జాతీయ లోక్ అదాలత్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విలేకరుల సమావేశం నిర్వహించారు.గౌరవ ప్రధాన న్యాయ మూర్తి శ్రీ వి. బాల భాస్కర్ రావు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి




జి.ఎస్.ఎల్. ప్రియాంక ఈ సమావేశంలో మాట్లాడారు. కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉండటంతో ఫిర్యాదుదారులు ఎక్కువ కాలం న్యాయపరమైన ప్రక్రియ కోసం వేచి ఉండాల్సి వస్తుందని, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే కేసులకు జాతీయ లోక్ అదాలత్ మంచి వేదికగా ఉంటుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ఎన్ఐ యాక్ట్‌కు సంబంధించిన కేసులతో పాటు ఇతర రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని వివరించారు.రెండు వర్గాలు పరస్పర అంగీకారానికి వస్తే కేసులను సులభంగా, వేగంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు కక్షిదారులకు త్వరగా న్యాయం అందుతుందని పేర్కొన్నారు.

కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉన్న కక్షిదారులు సెప్టెంబర్ 12న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని, రాజీ పడదగిన తమ కేసులను పరిష్కరించుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ అధికారులు కోరారు.

## వైద్య సేవల్లో ఈఎస్ఐసీ భేష్.!

**- సనత్‌నగర్ ఈఎస్ఐసీకి లభించిన ప్రత్యేక గుర్తింపు**

**- కిడ్నీ మార్పిడి నుంచి డిజిటల్ సేవల వరకు విస్తృతంగా సేవలు**

**- ఆసుపత్రిని సందర్శించిన ఉత్తరాఖండ్ మీడియా బృందం**

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** కిడ్నీ మార్పిడి, అత్యాధునిక వైద్య చికిత్సలు, వైద్య విద్య, డిజిటల్ ఆరోగ్య సేవలు.. ఇలా పలు రంగాల్లో ఈఎస్ఐసీ సనత్‌నగర్ తన సేవలను విస్తరిస్తోంది. ఒకే ప్రాంగణంలో వైద్య కళాశాల, సాధారణ ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండటంతో ఈఎస్ఐసీ పరిధిలోని ఉద్యోగులు, వారి కుటుంబాలకు విస్తృత వైద్య సేవలు అందుతున్నాయి.ఈఎస్ఐసీ సనత్‌నగర్‌లో అందుతున్న వైద్య సేవలను తెలుసుకునేందుకు ఉత్తరాఖండ్‌కు చెందిన 15 మంది మీడియా ప్రతినిధులు గురువారం ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, ప్రయోగశాలలు, అధునాతన వైద్య సదుపాయాలను పరిశీలించిన వారు వైద్యులు, అధికారులతో మాట్లాడి సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఈఎస్ఐసీ సనత్‌నగర్ వైద్య కళాశాల, ఆసుపత్రి డీన్ డాక్టర్ ఎస్. సీతాలక్ష్మి మీడియా ప్రతినిధులకు ఆసుపత్రి సేవలు, మౌలిక సదుపాయాలను వివరించారు. తెలంగాణలో ఈఎస్ఐసీ సేవలు మొత్తం 33 జిల్లాలకు విస్తరించి ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో 4 ఈఎస్ఐఎస్ ఆసుపత్రులు, 70 డిస్పెన్సరీలు, 8 శాఖా కార్యాలయాలు, 10 డిస్పెన్సరీ-కమ్-బ్రాంచ్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని చెప్పారు.

**- 1,044 పడకలు.. అన్ని రకాల వైద్య సేవలు**

సనత్‌నగర్ ప్రాంగణంలో మొత్తం 1,044 పడకలు ఉన్నాయి. వీటిలో 800 పడకలు ఈఎస్ఐసీ వైద్య కళాశాల, ఆసుపత్రికి, మరో 244 పడకలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కేటాయించారు. 159 ఐసీయూ పడకలు, 45 డయాలసిస్ పడకలు, 10 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, ఐదు అధునాతన ఓటీ సూట్లు ఉన్నాయి. అత్యవసర వైద్య సేవలు కూడా నిరంతరం అందుబాటులో ఉంటాయి.ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య గణనీ





యంగా పెరుగుతోంది. 2022లో 6.93 లక్షలుగా ఉన్న వార్షిక ఓపీడీ రోగుల సంఖ్య 2025లో 9.80 లక్షలకు చేరింది. రోజుకు సగటున 3,248 మంది ఓపీ సేవలను పొందుతున్నారు. ఇదే సమయంలో ఆసుపత్రిలో చేరుతున్న రోగుల సంఖ్య, శస్త్రచికిత్సలు కూడా పెరిగాయి. 2025లో బెడ్ ఆక్యుపెన్సీ 85.6 శాతంగా నమోదైంది.

**- కిడ్నీ మార్పిడిలో ముందంజ**

సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి సేవలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. నెఫ్రాలజీ, యూరాలజీ విభాగాల ఆధ్వర్యంలో సజీవ దాతలతో పాటు మృతదాతల నుంచి కూడా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారు. ఏబీఓ-ఇన్‌క ంపాటిబుల్ కిడ్నీ మార్పిడి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. 2024 జూన్ 8న తొలిసారిగా ఆసుపత్రిలో మృతదాత అవయవ సేకరణ చేపట్టారు. ఇప్పటివరకు 30 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించగా.. వాటిలో 18 సజీవ దాతల నుంచి జరిగిన మార్పిడులు ఉన్నాయి. 2025--26లో 59,868 మంది బీమా రోగులు హీమోడయాలసిస్ సేవలను వినియోగించుకున్నారు.

**- ఒక్క ఏడాదిలోనే 16.7 లక్షల పరీక్షలు**

ఆసుపత్రిలోని పాథాలజీ విభాగం కూడా కీలక సేవలు అందిస్తోంది. ఎన్ఏబీఎల్ ఎంట్రీ-లెవల్ తృతీయ స్థాయి డయాగ్నస్టిక్ లేబొరేటరీలో 162 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. ఇమ్యునోహిస్టోకెమిస్ట్రీ, మాలిక్యులర్ మార్కర్ వంటి ప్రత్యేక పరీక్షలు కూడా చేస్తున్నారు. 2025--26లో లేబొరేటరీలో 16.7 లక్షలకు పైగా పరీక్షలు నిర్వహించారు.

**- వైద్యంలోకి డిజిటల్ టచ్**

రోగులకు సేవలను మరింత సులభంగా అందించేందుకు ఆసుపత్రిలో డిజిటల్ సాంకేతికతను విస్తృతంగా ఉపయో గిస్తున్నారు. పీఏసీఎస్, ఈ-ఐసీయూ, సెంట్రల్ ఇన్ఫర్మేషన్ సిస్ట మ్ డ్యాష్‌బోర్డ్, ఆన్‌లైన్ శాంపిల్ సేకరణ వంటి సదుపా యాలు అందుబాటులో ఉన్నాయి.ఏఏఎం యాప్ ద్వారా ఓపీడీ సేవలు, ఆన్‌లైన్ వైద్య సంప్రదింపులు, ఇంటికే మందుల సరఫరా, ఇం టివద్ద నమూనాల సేకరణ వంటి సేవలను అందిస్తున్నారు. 5జీ ఆధారిత అంబులెన్స్ సేవలు కూడా రోగులకు
అందుబాటులోకి వచ్చాయి.

**- వైద్య విద్యకు పెద్దపీట**

వైద్య సేవలతో పాటు వైద్య విద్యలోనూ ఈఎస్ఐసీ సనత్‌నగర్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. వైద్య కళాశాలలో 150 ఎంబీబీఎస్ సీట్లతో పాటు 106 ఎండీ/ఎంఎస్, 15 ఎం.సీహెచ్, 12 డీఆర్ఎన్‌బీ, 4 డీఎన్‌బీ, 6 ఎఫ్ఎన్‌బీ కోర్సులు ఉన్నాయి. అలైడ్ హెల్త్ సైన్సెస్‌లో 72 సీట్లతో పలు ప్రత్యేక కోర్సులు నిర్వహిస్తున్నారు.మీడియా ప్రతినిధుల పర్యటనలో డాక్టర్ జయ కుందన్ గెడమ్, డాక్టర్ రత్నా గోసైన్, డాక్టర్ జి. లక్ష్మీ ప్రసాద్, డాక్టర్ జి. తిరుపతి తదితరులు వివిధ విభాగాల సేవలను వివరించారు. అనంతరం ప్రతినిధులు ఆసుపత్రిలోని ప్రయోగశాలలు, వైద్య విభాగాలను సందర్శించి అక్కడి సదుపాయాలను పరిశీలించారు.అత్యాధునిక వైద్య చికిత్సలతో పాటు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈఎస్ఐసీ సనత్‌నగర్ ముందుకు సాగుతోంది. పెరుగుతున్న రోగుల సంఖ్య, విస్తరిస్తున్న వైద్య సదుపాయాలు, కిడ్నీ మార్పిడి వంటి ప్రత్యేక చికిత్సలు, డిజిటల్ సేవలు.. ఆసుపత్రి ప్రస్థానంలో కీలక మార్పులకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## చేవెళ్ల పురపాలక సంఘం సాధారణ సమావేశం

**-నగర అభివృద్ధి పథకం పనులలో ఆలస్యం ఎందుకు**

**-సమస్యలు అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ**

**-సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తేవాలి : కమిషనర్ బి.యాదగిరి**

**-అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి : చైర్ పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి**

**ఆదాబ్ సైబరాబాద్, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ పురపాలక సంఘం కార్యాలయంలో చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి అధ్యక్షతన గురువారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి మాట్లాడుతూ.. ఈ సమావేశంలో సమస్యలు, అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించటం జరిగిందని, వార్డు సభ్యులు తమ వార్డు పరిధిలో డ్రైనేజీ మరియు విద్యుత్ సమస్యలను, మంచి నీటి సమస్యను పరిష్కరించేందుకు



అదనంగా బోర్ వెల్స్ వేయాలని సమావేశం దృష్టికి తేవడం జరిగిందని అన్నారు."నాగరాభివృద్ధి పథకం" కింద రూ,15 కోట్లతో చేపట్టిన పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై సభ దృష్టికి వచ్చిందని,ఇట్టి పనులు టెండర్ ప్రక్రియలో వున్నాయని త్వరలో పనులు ప్రారంభం అవుతాయని సంబందిత ఏఈ తెలపడం జరిగిందని, వార్డు సభ్యులు తమ వార్డులలోని సమస్యలను ఎప్పుడైనా కార్యాలయంలో సంప్రదించి అధికారులకు వెంటనే తెలియజేయాలని, వీధి దీపాలకు సంబంధించి "థర్డ్ ఐ" ఏర్పాటుపై రహదారుల మలుపుల వద్ద కొత్తగా స్థంబాలు ఏర్పాటు చేయాలని సభద్వారా ప్రతిపాదన తెలిపారని, దీనికి సంబంధించి ఇప్పటికే ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కి లేఖ రాసినట్లు కమిషనర్ తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేసి చేవెళ్ళ పట్టణ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో.. కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, మూడవత్ కృష్ణ నాయక్, మంగలి కళ్యాణి యాదగిరి, పెద్దోళ్ల దయాకర్, దూత మల్లేష్, దప్పు సువర్ణ చందు , కరికే మీనాక్షి సత్యం, బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సోలిపురం సుచిత బల్వంత్ రెడ్డి, కుర్వ మంగమ్మ మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మహమ్మద్ చాన్ పాషా, ఫర్హీన్ బేగం ఖదీర్, పురపాలక అధికారులు, మేనేజర్లు ఉమేందర్ సింగ్, నరేందర్, అక్కౌంట్స్ ఆఫీసర్ కృష్ణయ్య , ఏఈ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఇంధన రంగంలో కొత్త ఆవిష్కరణలకు 'ఎంసీం ఇగ్నైట్'

**ఆదాబ్ సైబరాబాద్, పుణే:** దేశ ఇంధన రంగంలో కొత్త సాంకేతికతలు, ఆవిష్కరణలకు మరింత ఊతమిచ్చేందుకు 'ఎంసీం ఇగ్నైట్' కార్యక్రమం ప్రారంభమైంది. ఇండియన్‌ఆయిల్, వెంచర్ సెంటర్, సీఎస్ఐఆర్--నేషనల్ కెమికల్ లేబొరేటరీ (సీఎస్ఐఆర్--ఎన్‌సీఎల్) సంయుక్తంగా పుణేలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.'అడ్వాన్సింగ్ ఎనర్జీ ఇన్నో వేషన్స్' పేరుతో జరిగిన ఈ కార్యక్రమానికి ఇంధన రంగానికి చెందిన ప్రముఖులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, డీప్‌టెక్ స్టార్టప్‌ల వ్యవస్థాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కేంద్ర పెట్రోలియం--సహజవాయువు మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మవిభూషణ్ డాక్టర్ ఆర్.ఏ. మాశెల్కర్ మాట్లాడుతూ.. భారత్ కేవలం ఉత్పత్తులను తయారు చేసే దేశంగా కాకుండా, ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు కేంద్రంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని ఇంధన సంస్థలు తమ ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలు, నిధులు, నిపుణుల మార్గదర్శకత్వాన్ని స్టార్టప్‌లకు అందుబాటులోకి తీసుకురావడం కీలక పరిణామమని పేర్కొన్నారు.ఇండియన్‌ఆయిల్ చైర్మన్ ఏ.ఎస్. సహ్నీ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఇంధన అవసరాలు వేగంగా పెరుగుతున్నాయని, భారత్‌లోనూ ఇంధన డిమాండ్ గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త సాంకేతికతలు వేగంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని చెప్పారు.

చాలా స్టార్టప్‌లు ప్రయోగశాల స్థాయిలో మంచి ఆలోచనలను అభివృద్ధి చేసినప్పటికీ, వాటిని వాస్తవ ప్రపంచంలో పరీక్షించి పెద్ద స్థాయికి తీసుకెళ్లే దశలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సహ్నీ తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఎంసీం ఇగ్నైట్ ద్వారా ఇండియన్‌ఆయిల్ మౌలిక సదుపాయాలను స్టార్టప్‌లకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని చెప్పారు. సాంకేతికతలను పరీక్షించేందుకు, తప్పిదాల నుంచి నేర్చుకునేందుకు, మార్కెట్‌కు అనువైన పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని వివరించారు.

ఇండియన్‌ఆయిల్, సీఎస్ఐఆర్--ఎన్‌సీఎల్ భాగస్వామ్యంతో ప్రధానంగా హైడ్రోజన్, మొబిలిటీ రంగాల్లో కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టనున్నారు. ఎంసీం ఇగ్నైట్ ద్వారా ఇంధన రంగంలో పనిచేస్తున్న గరిష్ఠంగా 30 డీప్‌టెక్ స్టార్టప్‌లను ఎంపిక చేయనున్నారు. హైడ్రోజన్, మొబిలిటీ,




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సబ్‌సర్ఫేస్ టెక్నాలజీ, ఆధునిక డ్రిల్లింగ్, బయోఎనర్జీ, కంప్రెస్డ్ బయోగ్యాస్, రిఫైనరీ ప్రక్రియల మెరుగుదల, డిజిటల్ అసెట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో పనిచేస్తున్న సంస్థలకు అవకాశం కల్పించనున్నారు.ఎంపికైన స్టార్టప్‌లకు రూ.50 లక్షల వరకు కన్వర్టిబుల్ ఫండింగ్ అందించనున్నారు. డెమో డేలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే సంస్థలకు అదనంగా రూ.1.5 కోట్ల వరకు నిధులు అందించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తమ మేధో సంపత్తిపై పూర్తి హక్కులను స్టార్టప్ వ్యవస్థాపకులే కొనసాగించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమాన్ని ఐఐటీ మద్రాస్ అమలు చేయనుండగా, ఐఐటీ కాన్పూర్, వెంచర్ సెంటర్, సీ-క్యాంప్, ఐఐఎంఏ వెంచర్స్ వంటి సంస్థలు ఇంక్యుబేషన్ భాగస్వాములుగా వ్యవహరించనున్నాయి.కార్యక్రమంలో వెంచర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్‌నాథ్ వేణుగోపాలన్, సీఎస్ఐఆర్--ఎన్‌సీఎల్ డైరెక్టర్ డాక్టర్ ఆశిష్ లేలే, ఎంసీ ఫౌండేషన్ సలహాదారు డాక్టర్ మధుకర్ గార్గ్ తదితరులు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్, ఇంధన రంగంలో భవిష్యత్ సాంకేతికతలపై నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎంసీ ఫౌండేషన్, వెంచర్ సెంటర్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీంతో పుణేలోని వెంచర్ సెంటర్ ఎంసీ కార్యక్రమానికి అధికారిక భాగస్వామ్య కేంద్రంగా మారింది. కొత్త ఆలోచనలను ప్రయోగశాలల నుంచి వాస్తవ వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు సాగనుంది.

# అభివృద్ధిపథంలో ఊరట్టం గ్రామపంచాయతీ

- కాంగ్రెస్ 1000 రోజుల పరిపాలనలో 30 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మంత్రి సీతక్క
- మంజూరుకు వివిధ దశలలో 70 కోట్ల రూపాయలు
- సీతక్క ప్రధాన అనుచరుడు, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్





**ఆదాబ్ సైబరాబాద్,ములుగు :** స్వంత గ్రామపంచాయతీ ఊరట్టం కు నిధుల వరద ములుగు జిల్లాలో టాప్ 10లో జీపీ ఊరట్టం గ్రామపంచాయతీమండలం మొత్తం వచ్చిన నిధులలో 30 శాతం నిధుల అక్కడే అభివృద్ధి కాంగ్రెస్ ప్రజాపాలన వచ్చి 1000 రోజులలో తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీలో నిధులు వరదల పారింది. పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ప్రధాన అనుచరుడు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ స్వంత గ్రామపంచాయతీ కావడంతో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి సంక్షేమం, అభివృద్ధి రెండు సమానంగా జిల్లాలో గుర్తింపుగా మండలంకు విడుదల అయినా మొత్తం నిధులలో 30 శాతం నిధుల ఊరట్టం గ్రామపంచాయతీలలోనే ఖర్చు చేశారు పంచాయతీ రాజ్, ఐటీడీ ఏ, ఆర్ డబ్లు ఎస్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, ఫారెస్ట్, ఇ జి ఎస్,ఎండోమెంట్, రూరల్ డెవలప్మెంట్, ఏ డిపార్ట్మెంట్ చుసిన ఏ విధమైన నిధుల చూసిన ఈ కాంగ్రెస్ ప్రజాపాలన 1000 రోజుల ప్రజాపాలనను ఊరట్టం గ్రామపంచాయతీలో ఉన్న నాయకులు విజయ వంతంగా ఉపయోగించుకున్న విధానం ఇప్పుడు ములుగు జిల్లా మొత్తం చర్చనీయం అయింది ఇంకా మంజూరు వివిధ దశలలో 70 కోట్ల రూపాయల పనులు ఉన్నాయి.మంత్రి సీతక్క కి మొదటి నుండి అభిమానం ఎక్కువ ఉండటంతో ఎలాంటి దరఖాస్తు వచ్చిన రాజకీయాలకు అతీతంగా నిధులు మంజూరు చేస్తుండటం చదువుకున్న వాళ్ళు, యువత చైతన్య పొందటం మరొక కారణం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదములు చెర్ప రవీందర్ సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు

మా గ్రామపంచాయతీకి జిల్లాలోనే గుర్తింపు పొందే విదంగా ఎక్కువ నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్కకి మాగ్రామపంచాయతీ ప్రజలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు ముందు ముందు కూడా ఇలాగే విడుదల చేసి ఈ గ్రామపంచాయతీ అభివృద్ధిని ఆదర్శ జీపీ గా చేయాలి అని కోరుకుంటున్నాం

# కొండా సురేఖ ఎపిసోడ్.. నేటి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయో: రాజాసింగ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య నెలకొన్న రాజకీయ వివాదం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిందన్నారు. ఈ వ్యవహారం ఢిల్లీకి చేరినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొందని తెలిపారు. ఈరోజు(గురువారం) జరగనున్న ప్రెస్‌మీట్‌పై అందరి దృష్టి నెలకొందన్నారు. మంత్రి కొండా సురేఖ రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? కాంగ్రెస్ అధిష్ఠానం ఏదైనా చర్య తీసుకుంటుందా? లేక ఈ వివాదాన్ని అంతర్గతంగా పరిష్కరించుకుంటారా? అనే ప్రశ్నలు జోరుగా వినిపిస్తున్నాయని తెలిపారు. ఇవాళ్టి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయో చూడాలి అంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.కాగా.. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె అనుచిత వ్యాఖ్యలు, దీనిపై మంత్రి సమాధానం తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. మంత్రి అంశం ప్రస్తుతం కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి చేరింది. ఈరోజు సురేఖ వ్యవహారంపై అధిష్ఠానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సర్వాత్రా ఉత్కంఠ నెలకొంది.

# గణేష్ ఉత్సవాలకు సైబరాబాద్ సిద్ధం..!

- నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** రాబోయే వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో సీఎంసీ కమిషనర్ సృజన, ఐఏఎస్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సమావేశంలో పాల్గొని ఉత్సవాల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.వినాయక మండపాల వద్ద, గణేష్ విగ్రహాలను తరలించే మార్గాల్లో అవసరమైన రోడ్ల మరమ్మతులు చేపట్టడం, వీధి దీపాలను ఏర్పాటు చేయడం, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం, ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అలాగే వినాయక నిమజ్జన ప్రదేశాల్లో భక్తులకు, నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. ఈ పనులన్నింటినీ ఈ నెల 10వ తేదీలోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.వినాయక చవితి ఉత్సవాలను నిబంధనలకు అనుగుణంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కోరారు.ముఖ్యంగా కుత్బుల్లాపూర్ పరిధిలోని వినాయక నిమజ్జన ప్రదేశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువుల్లో నీటి మట్టం తక్కువగా ఉన్నందున నిమజ్జన సమయంలో సమస్యలు తలెత్త కుండా ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.సమావేశంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ స మితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్, కో-కన్వీనర్లు నల్ల జైశంకర్ గౌడ్, బలరాం, మహిళా ఇన్‌చార్జిలు సుహాసిని శక్తి, లీగల్ శివానందు, కవితా రెడ్డి, డివిజన్ కన్వీనర్లు పీ.బీ. శ్రీనివాస్, శంకర్, నాగరాజు, మాధవులు, కో-కన్వీనర్లు హనుమయ్య, కేసారం రాజు, లానా, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ విషయంలో హైకమాండ్ నిర్ణయమే ఫైనల్: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 03:** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అంశంలో పార్టీ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె విషయంలో పార్టీ హైకమాండ్ వద్ద పూర్తి సమాచారం ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణలో ఎవరికీ చోటు ఉంటుందనేది పార్టీ హైకమాండ్ చూసుకుంటుందని తెలిపారు. హైకమాండ్ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని పార్టీ నేతలతోపాటు శ్రేణులకు ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పోరాటం చేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కొండా సురేఖపై కాంగ్రెస్ వేటు.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆదేశం!



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె సుస్మిత పటేల్ చేసిన తీవ్ర విమర్శల నేపథ్యంలో, క్రమశిక్షణ చర్యల్లో భాగంగా మంత్రి పదవికి రాజీనామా చేయాలని సురేఖను హైకమాండ్ ఆదేశించింది. ఈ పరిణామంతో ఆమె కేబినెట్ నుంచి వైదొలగడం ఖాయమైపోయింది.గత కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత పటేల్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ విచారణ జరిపి, అధిష్ఠానానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ నివేదికను, రాష్ట్ర పార్టీ నేతల అభిప్రాయాలను తీవ్రంగా పరిగణించిన కాంగ్రెస్ పెద్దలు, కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలని నిర్ణయించారు.ఇందులో భాగంగా సాయంత్రంలో గా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కొండా సురేఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఆమె స్వయంగా తప్పుకోని పక్షంలో, తక్షణమే బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు సంబంధించిన సిఫార్సు లేఖ గవర్నర్‌కు చేరినట్లు కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి, ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన కొండా సురేఖ దంపతులు, అక్కడి పరి ణామాలపై గురువారం మీడియా సమావేశంలో వివరణ ఇవ్వాలని భావించారు. అయితే, వారుదంపతులు, అక్కడి పరి ణామాలపై గురువారం స్పందించేలోపే అధిష్టానం ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. కొండా సురేఖ అనుచరులు, కార్యకర్తలు ఈ వార్తతో షాక్‌కు గురయ్యారు. మొత్తానికి, కొండా సురేఖ రాజీనామా చేస్తారా లేక బర్తరఫ్‌కు గురవుతారా అనే దానిపై సాయంత్రానికి స్పష్టత రానుంది.

# రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్




**మహబూబ్ నగర్ :** రాష్ట్రంలోని అన్ని రంగాలను సర్వనాశనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు పట్టిన శనిలా దాపురించిందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. జడ్చర్ల నియోజకవర్గం నవాబ్ పేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ రైతు గర్జనలో ఆయన మాట్లాడారు.సంక్షేమ పథకాలు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని లూటీ చేస్తుంది. అంతర్గత కుమ్ములాటలు,వాటాల పంచాయితీతో కాంగ్రెస్ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. తెలంగాణ సొమ్ము ఢిల్లీకి మూటలు మోస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అడ్మినిస్ట్రేషన్ కుప్పకూలింది.. కనీసం మంచినీళ్లు ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతకావడం లేదని అన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రజలకు అండగా నిలిచేందుకు నిరసన కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.రైతు సంక్షేమం కోసం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. కేసీఆర్‌ను తిట్టడానికే రేవంత్ రెడ్డి మీటింగ్‌లు పెడుతున్నాడని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ చేపడితే పనులు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టిందని దుయ్యబట్టారు.

# పెద్దపల్లిలో సింగరేణి ప్రాజెక్టులో ప్రమాదం.. ఐదుగురికి గాయాలు




**పెద్దపల్లి, సెప్టెంబర్ 3:** జిల్లాలోని రామగిరి సింగరేణి సంస్థ ఆర్‌జీ-3 ఏరియాలో ఉన్న అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ప్రమాదం చోటుచేసుకుంది. నైట్ షిఫ్ట్ ముగింపు సమయంలో ఎయిర్ ట్యాంకర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు భయాందోళనకు గురయ్యారు. ఈ పేలుడు ధాటికి మొత్తం ఐదుగురు కార్మికులు గాయపడినట్లు సమాచారం. వారిలో ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురికాగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే తోటి కార్మికులు అప్రమత్తమై గాయపడిన వారిని బయటకు తీసుకొచ్చారు. అనంతరం ఐదుగురు కార్మికులను చికిత్స నిమిత్తం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో బాధిత కార్మికులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రాజెక్టులో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ భద్రతా ప్రమాణాల అమలుపై కూడా పరిశీలన చేసే అవకాశం ఉంది. మరోవైపు గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. సింగరేణి ప్రాజెక్టుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది

# ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు



**మెదక్, సెప్టెంబర్ 3:** జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు.మల్లన్నసాగర్ నుంచి 17 కిలో మీటర్ల టన్నెల్ పనులు దీ=హా హయాంలోనే 85 శాతం పూర్తి అయ్యాయని హరీశ్ చెప్పారు. కాళేశ్వరం 18, 19 ప్యాకేజీల తో సింగూరు ప్రాజెక్టు నింపుకోవడానికి ఆనాడు కేసీఆర్ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ నీటిని నిజాం సాగర్‌కు కూడా తీసుకెళ్లేలా ప్లాన్ చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కాలువను గజం కూడా తవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను కట్టలేదని విమర్శించారు.ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి అన్నారు. 5 లక్షల ఎకరాలకు నీరు అందించే సంగమేశ్వర బసవేశ్వర పనులను నిలిపివేశారని అన్నారు. హల్దీ ప్రాజెక్టు, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారని తెలిపారు. దుబ్బాకలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను 80 శాతం దీ=హా హయాంలో చేయగా కేవలం 20 శాతం పనులు కూడా ఇంకా పూర్తికాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ డెడ్ స్టోరేజీలకు చేరాయని అన్నారు. 50 కోట్ల రూపాయల నిధులు ఇస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని.. కానీ ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆగిపోయిన కాళేశ్వరం పనుల దగ్గర నుంచి సెల్ఫీ తీసి సీఎం రేవంత్ రెడ్డికి పంపించానని.. వెయ్యి రోజుల పాలనలో ఏమేం పనులు ఆగిపోయాయో అవన్నీ సీఎంకి పంపిస్తామని హరీశ్ తెలిపారు.

## టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం అరెస్ట్




**తిరుపతి:** తిరుమల తిరుపతి దేవస్థాన డిప్యూటీ ఈవో లోకనాథం ఇంట్లో బుధవారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు చేపట్టిన దాడులు గురువారం ఉదయం ముగిశాయి. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో పత్రాలు, బంగారం, వెండి, నగదు బయటపడ్డాయి. రూ. 5 కోట్ల విలువ ఆస్తులు, 2 కిలోల బంగారం, 6.5 కిలోల వెండి, రూ. 12 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అటు టీడీడీ వర్గాలు, ఇటు ప్రజల్లో ఈ కేసు కలకలం రేపింది. అధికారులు లోకనాథంను అరెస్ట్ చేసి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. నేడు నెల్లూరు కోర్టులో అతడిని హాజరుపరచనున్నట్లు సమాచారం.కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న విచారణలో వెల్లడైన విషయాల ఆధారంగా లోకనాథం (పై కేసు నమోదు చేశారు. ఏసీబీ అధికారుల తనిఖీల్లో వెలుగు చూసిన నగదు, బంగారం, వెండి, ఆస్తుల విలువను లెక్కిస్తున్నారు. వాటికి సంబంధించిన ఆదాయ వనరులపై ఆరా తీస్తున్నారు. వాటికి సంబంధించిన లెక్కలు ఉన్నాయా లేదా అక్రమంగా సంపాదించిందా అని దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం ఖాయం

**విజయవాడ, సెప్టెంబర్ 03:** స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని విజయవాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేయర్ ఎన్నికల్లో కూటమి విజయం తథ్యమన్నారు. తాము 95 శాతంతో స్ట్రైక్ రేట్ చేయబోతున్నామని.. అందులో ధోకా లేదని చెప్పారు. గురువారం విజయవాడలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విజయవాడలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. మన కలల రాజధాని అమరావతి, పోలవరం పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పని చేస్తున్నామని అన్నారు. ఇక్కడ మనకు పోటీ లేదని.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అభ్యర్థులకు ధోకానే లేదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీ కోసం పనిచేసిన వారందరూ.. ఈసారి అదృష్టం వరిస్తుందని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. మేయర్‌ని నేరుగా ప్రజలు ఎన్నుకునేలా సీఎం చంద్రబాబు నాయుడు ఓ చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్నారని



తెలిపారు. డైరెక్ట్ మేయర్ ఎలక్షన్ అనేది సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోనే జరిగిందని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఓ మేయర్ పదవి సాధించుకుందంటే.. డైరెక్ట్ ఎలక్షన్ ద్వారానే అని ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని వివరించారు. ప్రజల్లో తమ పట్ల అభిమానం అధికంగా ఉంటుందని చెప్పారు. మొట్టమొదటి డైరెక్ట్ మేయర్ పంచుమర్తి అనురాధ అని గుర్తు చేశారు. టీడీపీ అభ్యర్థిగా విజయవాడలో భారీ మెజారిటీతో ఆమె గెలుపొందారని అన్నారు.ఆ తర్వాత కొంతమంది వ్యక్తులు వచ్చి తాము డైరెక్ట్‌గా గెలవలేమని చెప్పారని పేర్కొన్నారు. దీంతో మేయర్ ఎన్నికపై కార్పొరేషన్‌లో కార్పొరేటర్ల ద్వారా ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్‌గా నిర్ణయించారని తెలిపారు. మళ్ళీ చంద్రబాబు నాయుడు.. ప్రజల అభిప్రాయం మేరకే మేయర్ అని ప్రకటించారని చెప్పారు. ఈ ఎన్నికల ద్వారా చక్కటి అభ్యర్థులు వస్తారని.. గజిబిజి, గందరగోళం లేకుండా చక్కగా ఎలక్షన్ కూడా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు. ఓ సాధారణ మహిళను ఎమ్మెల్సీగా తీసుకొచ్చాందింతో మేయర్ ఎన్నికపై కార్పొరేషన్‌లో ´ని చెప్పారు.టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి లోకేష్, కూటమి ఆధ్వర్యంలో, ఎవరైతే పార్టీ కోసం కష్టపడుతున్నారో, ఎవరికైతే ప్రజల్లో మంచి పేరుందో.. అటువంటి వారినే అభ్యర్థులుగా నిలబెడతామని తెలిపారు. దసరా ఉత్సవాల నేపథ్యంలో ఇక్కడ ఎన్నికలు జరిగితే ఇబ్బంది వాతావరణం ఉంటుందన్నారు. నిజంగానే ఎలక్షన్లు దసరా సమయంలో ఉంటే, పోలీస్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ బిజీగా ఉంటారని పేర్కొన్నారు. ఈ అంశాన్ని పరిగణలోకి తోసు కోవాలని ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశామన్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి కూడా సానుకూల స్పందన వస్తుందని భావిస్తున్నట్లు ఎంపీ కేశినేని చిన్ని చెప్పారు..

# కొత్త పింఛన్లు, స్థానిక ఎన్నికలు.. మంత్రులతో లోకేశ్ కీలక చర్చ

**అమరావతి, సెప్టెంబర్ 3:** తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. కొత్త పింఛన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశల వారీగా కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రి లోకేశ్ అన్నారు. వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రులకు తెలిపారు. అలాగే, స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమవ్వాలని.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలన్నారు. అక్టోబర్‌లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని..ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.కోర్టు పెండింగ్‌లో ఉన్నవి కూడా త్వరితగతిన పరిష్కరించుకుని అన్నింటిలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. తొలుత పురపాలికలు, తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికలు వాయిదా పడాలన్న గొడ్డలి పార్టీ




కుయుక్తులు పని చేయవని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగి రాష్ట్రానికి నష్టం జరగాలనే కుట్రతో గొడ్డలి పార్టీ ఉందని మండిపడ్డారు. అన్ని కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించుకుని అనుకున్న సమయానికి ఎన్నికలు నిర్వహించి తీరుతామని తేల్చిచెప్పారు. విద్యా శాఖను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రల పట్ల తనతో పాటు సంబంధిత మంత్రులూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేశ్ సూచించారు.విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంక్షేమ శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కుట్రల్ని ధీటుగా తిప్పికొట్టాలని మంత్రి అన్నారు. మాట వినని అధికారుల్ని ఉపేక్షించేది లేదన్నారు. కొందరు అధికారుల పనితీరు శాఖకు, మంత్రికి చెడ్డపేరు తెచ్చేలా ఉంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరిద్దరు అధికారుల తీరు వల్లే ఇటీవల కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పుకొచ్చారు. వైద్య రంగానికి సంబంధించి ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని తప్పు పడుతూ కొందరు ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాటిపైనా సూచించారు. సెప్టెంబర్ 9న అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా నిర్బంధించి 3ఏళ్లు అవుతుందని, నాటి దుశ్చర్య నుంచి ఎన్నో సవాళ్లు ఎదుర్కొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరు అందరికీ గుర్తు చేసేలా సెప్టెంబర్ 9న ఓ కార్యక్రమానికి రూపకల్పన చేద్దామన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు, పొదుపు చర్యలతో సమస్యను అధిగమిద్దామని మంత్రులతో లోకేశ్ పేర్కొన్నారు.

## సర్కార్ కీలక అడుగు - ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం ఉచిత ప్రవేశాలపై కమిటీ

ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాల మార్గదర్శకాల సవరణకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)(సీ) ప్రకారం ఏపీలోని ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించేందుకు ఉన్న మార్గదర్శకాలను సవరించే దిశగా సర్కార్? కీలక నిర్ణయం తీసుకుంది.సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 13న ఇచ్చిన తీర్పు ప్రకారం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జారీ చేసిన ఆదేశాలకనుగుణంగా ప్రస్తుత నిబంధనలను సవరించి, పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఛైర్‌పర్సన్‌గా 16 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కమిటీకి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ సమీమ్ అన్సారియా ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. విద్యాశాఖలోని వివిధ విభాగాల డైరెక్టర్లు, ఎన్టీఆర్ జిల్లా డీఈవో, బాపట్ల ఎంఈవోలతో పాటు న్యాయ సలహాదారులు, ఎన్జీఓ ప్రతినిధి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధి, చట్టం కింద ప్రవేశాలు పొందిన ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు.ఆర్టీఈ చట్టం, ఏపీ ఆర్టీఈ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పు, ఎన్‌సీపీసీఆర్ నిబంధనలను సమగ్రంగా అధ్యయనం చేయడం ఈ కమిటీ బాధ్యత. ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టడం, సీట్ల వివరాలు వెల్లడించడం, ఫీజుల రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై నూతన విధానాలను సిఫార్సు చేయనున్నారు.

## క్రెడిట్ చోరీ వ్యాధికి మొదటి రోగి జగన్:



**అమరావతి, సెప్టెంబర్ 3:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్‌కు క్రెడిట్ చోరీ వ్యాధి బాగా ముదిరిపోయిందని.. వైద్యుడు కూడా లేని ఇలాంటి వ్యాధికి మొదటి రోగి జగనే అంటూ ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఏ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసినా, ఉదయం అవినీతి జరిగిందని... సాయంత్రం తన ఘనతని చెప్పుకుంటున్నారంటూ జగన్‌పై విరుచుకుపడ్డారు. మందుల డోస్ అయినా పెంచాలి లేదా, మాట్లాడటమైనా మానేస్తే ఆయనకే మంచిదంటూ హితవుపలికారు. రైతులు, మహిళలు పాలాభిషేకాలు, పాదాభివందనాలు చేస్తుంటే క్రెడిట్ చోరీ అని డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.వెలిగొండ, అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం, గూగుల్ ఇలా ప్రతిదీ తన ఘనతగా జగన్ చెప్పుకోవటాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. 'జగన్‌కు ఉన్న క్రెడిట్ ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టడం, తాకట్టు పెట్టడం, విధ్వంసం చేయటమే. అలాంటి క్రెడిట్‌లు కూటమి ప్రభుత్వానికి పొరపాటున కూడా అక్కర్లేదు. క్రెడిట్ చోరీ ఒక రాజకీయ జబ్బుగా మారింది.. దానికి మందు ప్రజలే వేస్తారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదు.. మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడు. అభివృద్ధి చేయడం చేతకాకపోతే కనీసం చేసిన వాళ్లకు క్రెడిట్ ఇవ్వండి' అంటూ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హితవుపలికారు.

# చంద్రబాబు అపర భగీరథుడు: పోలవరం జలాలకు పూజలు చేసి, జగన్‌పై విరుచుకుపడ్డ వర్మ

**కాకినాడ జిల్లా:** కత్తిపూడి సమీపంలో పోలవరం కాలువ జలా లకు పూజ చేసిన వర్మ పట్టిసీమ ప్రాజెక్టును తల పెట్టినప్పుడు జగన్ వెకిలి నవ్వు లు నవ్వారని మండిపాటువైసీపీ హయాం లో పురుషోత్తపట్నం పనులను పక్కన పెట్టారని విమర్శఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ అపర భగీరథుడిగా అభివర్ణించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం జలాలను మళ్లించి ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని చంద్రబాబు సస్యశ్యామలం చేశారని ప్రశంసించారు. కాకినాడ జిల్లా కత్తిపూడి సమీపంలో పోలవరం ఎడమ కాలువ జలాలకు ఈరోజు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వర్మ...




చంద్రబాబు చేపట్టిన పాదయాత్రలోనే పురుషోత్తపట్నం ప్రాజెక్టు ఆలోచన రూపుదిద్దుకుందని గుర్తుచేశారు. ఆ తర్వాత రూ.1,650 కోట్ల అంచనా వ్యయ ంతో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టు ను వేగంగా పూర్తి చేశారని, పిఠాపు రంలోనే దీనికి శంకుస్థాపన జరిగిం దని వివరించారు. ఈ ప్రాజెక్టు పనులను అడ్డుకోవడానికి, నిలిపివేయడానికి గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏకంగా కేంద్రానికి లేఖలు రాశారని మండిపడ్డారు. గతంలో పట్టిసీమ ప్రాజెక్టును తలపెట్టినప్పుడు జగన్ మోహన్ రెడ్డి వెకిలి నవ్వులు నవ్వారని, సుజల స్రవంతి ప్రాజెక్టును సైతం అడ్డుకుని ఉత్తరాంధ్రకు తీవ్ర ద్రోహం చేశారని నిప్పులు చెరిగారు. చంద్రబాబుకు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అసూయతోనే పురుషోత్తపట్నం పనులను వైసీపీ హయాంలో పక్కనబెట్టారని విమర్శించారు.పురుషోత్తపట్నం ప్రాజెక్టు వల్ల ఏలేరు ఆయకట్టు పరిధిలోని ఐదు నియోజకవర్గాల రైతులకు నిరంతర సాగునీరు అందుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాల్లో రెండు పంటలకు అవసరమైన నీరు సమకూరుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పురుషోత్తపట్నం నుంచి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా 3,400 క్యూసెక్కుల నీరు అనకాపల్లికి చేరుకుందని, గ్రావిటీ ద్వారా తుని ప్రాంతానికి కూడా సాగునీరు సమృద్ధిగా వెళ్తోందని తెలిపారు.

## ఏపీ జెన్‌కోకు దక్కని సింగరేణి బొగ్గు ప్రభుత్వం ద్వారా లేఖ పంపే యోచన

**అమరావతి, సెప్టెంబర్ 3:** సింగరేణి గత రెండు నెలలుగా ఏపీ జెన్‌కోకు కేటాయించిన కోటా ప్రకారం బొగ్గు సరఫరాను నిలిపివేసింది. తెలంగాణలోని టీఎస్ జెన్‌కో, ఎన్‌టీపీసీలకు బొగ్గు సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున, ఏపీ జెన్‌కోకు సరఫరాను నిలిపివేయాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు.గతంలో కూడా బొగ్గు సరఫరా నిలిపివేతకు సంబంధించిన ఇలాంటి సమస్యనే ఏపీ జెన్‌కో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా నిర్ణీత కోటాను సరఫరా చేసేందుకు సింగరేణి అంగీకరించింది. అయితే జులై నుంచి సరఫరా మళ్లీ నిలిచిపోయింది. ఏపీ జెన్‌కో ఉన్నతాధి కారులు పరిస్థితిని వివరిస్తూ సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాసినప్పటికీ ఎటువంటి స్పందన రాలేదు. దీనివల్ల ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సింగరేణికి అధికారిక లేఖ పంపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం: కేంద్ర మంత్రిత్వ శాఖ సింగరేణి నుంచి ఏపీ జెన్‌కోకు ఏటా 6.9 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు కోటాను కేటాయించింది. జూన్ వరకు సింగరేణి కొంత బొగ్గును సరఫరా చేసినప్పటికీ జులైలో సరఫరా ఆగిపోయింది. ఈ ఏడాది



ఇప్పటివరకు 2 ఎమ్?ఎమ్?టీ బొగ్గు సరఫరా కావాల్సి ఉంది. అంతేకాకుండా సరఫరా చేసిన బొగ్గు అవసరమైన అధిక నాణ్యతతో కాకుండా తక్కువ నాణ్యతతో ఉంది. ఎల్?నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని గరిష్ట స్థాయికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రోజుకు 30 రేకుల (రైలు వ్యాగన్ల) బొగ్గు అవసరం. ఉత్పత్తి ఈ అవసరాన్ని మించి ఉంటేనే ఏపీకి బొగ్గు సరఫరా చేస్తామని సింగరేణి చెబుతోంది. ప్రస్తుతం రోజువారీ ఉత్పత్తి 25 రేకులకు మించడం లేదు.ప్రత్యామ్నాయం వైపు: సింగరేణి సరఫరా చేసే అధిక-నాణ్యత గల బొగ్గుకు సమానమైన నాణ్యత కలిగిన బొగ్గు ఒడిశాలోని మహానది కోల్‌ఫీల్డ్స్ బెంగాల్‌లోని ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ వద్ద లభిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రానికి కేటాయించిన కోటాలో సుమారు 60 శాతాన్ని సింగరేణి నుంచి ఈ రెండు ప్రాంతాలకు బదిలీ చేయాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను కోరాలని అధికారులు నిర్ణయించారు. సింగరేణి నుంచి బొగ్గు సరఫరాలో అంతరాయం కారణంగా గత రెండు నెలలుగా రాష్ట్రం ఎమ్‌సీఎల్, ఈసీఎల్ నుంచి సేకరించిన బొగ్గుపై ఆధారపడాల్సి వచ్చింది.

## ఇలాంటి పోలీసులు ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి




**అమరావతి** : గుంటూరు బాలిక మిస్సింగ్ కేసులో ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పోలీసులు ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలంది. మూడు నెలలైనా బాలిక ఆచూకీ కనిపెట్టలేకపోయారు. ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా కూడా ఒక బాలిక ఆచూకీని కనిపెట్టలే కపోతున్నారా? అసలు మీరు విచారణ చేస్తున్నారంటే మేము నమ్మాలా? అని ప్రశ్నిం చింది. బాలికను రేపటిలోగా పరచాలని ఉన్నత న్యాయస్థానం డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# 'ఇది కోట్లాది మంది మనోభావాలతో ముడిపడింది వెంటనే చర్యలు తీసుకోవాలి' శుద్ధీకరణపై నడ్డాకు ఖర్గే లేఖ



**న్యూఢిలీ** రాజ్యసభలో బీజేపీ నేత జేపీ నడ్డాకు కాంగ్రెస్ నేత, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీలో జరిగిన 'శుద్ధీకరణ' ఘటనలో పాల్గొన్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వారి పై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యేలా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామిని ఆదేశిం చాలని నడ్డాను కోరారు. రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తినప్పుడు, విచారణ అనంతరం దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నడ్డా ఇచ్చిన హామీని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేశారు. శుద్ధీకరణ అంశం కేవలం తన వ్యక్తిగతమో, కాంగ్రెస్‌కు సంబం ధించనదో కాదన్నారు. ఇది కోట్లాది మంది మనోభావాలతో ముడిపడిన అంశంగా అభివర్ణించారు. ఈ ఘటన జరిగి 24 రోజులు గడిచినప్పటికీ, ఇందులో పాల్గొన్న సంస్థలు, వ్యక్తులపై కనీసం కూడా నమోదు చేయకపోవడం పట్ల ఖర్గే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ఈ ఘటనలో అత్యంత అభ్యంతరకరమైన విషయం ఏంటంటే, నేను ప్రసంగించిన రామ్‌లీలా మైదాన్ వేదిక వద్ద భారత రాజ్యాంగ స్ఫూర్తికి, మానవ విలువలకు విరుద్ధంగా 'శుద్ధీకరణ' చేశారు. ఈ ప్రక్రియను అంటరానితనంతో ముడిపడి ఉందని సాధారణంగా భావిస్తారు." అని సెప్టెంబర్ 2న నడ్డాకు రాసిన లేఖలో ఖర్గే పేర్కొన్నారు. "ఈ సమస్య నా వ్యక్తిగత విషయానికో లేదా కాంగ్రెస్? అధ్యక్ష పదవికో పరిమితమైనది కాదని నేను స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఇది రోజూ ఇలాంటి కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్న కోట్ల మంది ప్రజల మనోభావాలతో ముడిపడి ఉంది. అలాంటి తప్పులు చేసేవారికి తగిన గుణపాఠం చెప్పడం చాలా అవసరం. ఈ ఆగ్రహం కేవలం నాది మాత్రమే కాదు. ఆ కోట్లాది మంది ప్రజల ఆవేదన. ఇది సమాజంలోని ఒక నిర్దిష్ట వర్గాన్ని నేరుగా ప్రభావితం చేసే విషయం. అందుకే, ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడానికి నేను ఈ విషయాన్ని సభలో కూడా లేవనెత్తాను. కాబట్టి, ఈ వాస్తవాలు, రాజ్యసభలో ఇచ్చిన హామీల నేపథ్యంలో హల్ద్వానిలో నా బహిరంగ సభ తర్వాత రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన 'శుద్ధీకరణ'లో పాల్గొన్న వ్యక్తులు, సంస్థలపై నమో దు చేసేలా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిని ఆదేశి ంచాలని నేను మిమ్మల్ని మరోసారి కోరుతు న్నాను."అసలేం జరిగింది?ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో మల్లికా ర్జున ఖర్గే బహిరంగ సభ నిర్వహించారు. అనం తరం ఆగస్టు 11న కొందరు వ్యక్తులు అక్కడి సభా వేదికను శుద్ధిచేశారన్న ఆరోపణలతో రాజకీయ వివాదం చెలరేగింది. ఈ విషయంపై ఆగస్టు 29న దిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్? గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఖర్గే బహిరంగసభ వేదికను శుద్ధి చేసి అంటరానితనాన్ని ప్రోత్సహించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అయితే, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు షెడ్యూల్డ్ కులాల (రాజ) వర్గం వారి మనోభావాలను దెబ్బతీశాయని కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఖర్గే నిర్వహించిన కార్యక్రమానికి కుల రంగు పులిమారనే ఆరోపణలపై రాహుల్?పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు ప్రేరేపించడం, మతపరమైన భావాలను దెబ్బతీసే ఉద్దేశపూర్వక చర్యలకు సంబంధించిన నిబంధనల కింద కేసు నమోదు చేశామని తెలిపారు. అలాగే, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల చట్టం 1989లోని నిబంధనలను కూడా ఇందులో చేర్చినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఆప్ మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు ఊరట



**ఢిల్లీ:** ఆప్ నేత, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు భారీ ఊరట లభించింది. జల్ బోర్డు కేసులో అరెస్టైన ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. రూ.2 లక్షల పూచీకత్తు, ఇద్దరు సంతకాల హామీతో సత్యేంద్ర జైన్‌కు బెయిల్ లభించింది. పీసీ యాక్ట్ కింద స్పెషల్ జడ్జి సత్యేంద్ర జైన్‌కు బెయిల్ ఇస్తున్నట్లు ప్రకటించారు. సత్యేంద్ర జైన్ గతంలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. ఈ సమయంలో ఢిల్లీ జల్ బోర్డు (డీజేబీ)లో జరిగిన అవినీతి కేసులో గత ఆగష్టు 18న సత్యేంద్ర జైన్‌ను ఢిల్లీలో ఏసీబీ అరెస్టు చేసింది. డీజేబీలో మురికినీటి శుద్ధీకరణ ప్లాంట్ టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తాయి ఇందులో మంత్రి సత్యేంద్ర జైన్‌తోపాటు డీజేబీ సీఈవో ఉదిత్ ప్రకాష్ రాయ్, మాజీ కాంట్రాక్టువల్ కన్సల్టెంట్ అంకిత్ శ్రీవాస్తవతోపాటు మరో ఇద్దరిని ఏసీబీ అరెస్టు చేసింది. తన అరెస్టుకు వ్యతిరేకంగా సత్యేంద్ర జైన్ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు గురువారం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ అరెస్టును ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించింది. రాజకీయ కుట్రలో భాగంగానే ఆయనను అరెస్టు చేశారని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఈ అంశంలో బీజేపీ, ఆప్ మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు నడిచాయి.

## సిబ్బంది సూసైడ్‌లను నివారించేందుకు సీఆర్పీఎఫ్ కోర్ గ్రూపు ఏర్పాటు




**న్యూఢిల్లీ:** సెంట్రల్ రిజర్వ్ పోలీసు గత ఏడాది ఆత్మహత్యలు పెరిగాయి. 2025లో సుమారు 59 మంది సిబ్బంది బలవన్మరణానికి పాల్పడ్డారు. అయితే ఆ ఆత్మహత్యల పరంపరను అడ్డుకునేందుకు సీఆర్పీఎఫ్ సిద్ధమైంది. పది మంది సభ్యులతో కోర్ గ్రూపును ఏర్పాటు చేసింది. ఆ గ్రూపులో సీనియర్ల ఆఫీసర్లు ఉన్నారు. గడిచిన అయిదేళ్లలో అత్యధికంగా 2025లో 59 మంది సిబ్బంది సూసైడ్ చేసుకున్నారు. కోర్ గ్రూపు నకు సీఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ నేతృత్వం వహి ంచనున్నారు. ప్రతి నెలకు ఒకసారి డీజీ నేతృత్వంలో సమీక్ష జరగనున్నది. సూసైడ్ ఘటనల గురించి సమీక్షించనున్నారు. సీఆర్పీ ఎఫ్‌లో మొత్తం 3.25 లక్షల మంది సిబ్బంది ఉన్నారు. సూసైడ్ చేసుకున్నవారిలో 80 శాతం మంది కానిస్టేబుళ్లే ఉన్నారు. 77 కేసుల్లో.. విధుల్లో ఉన్నపుడే సిబ్బంది ఆత్మహత్య చేసుకు న్నారు. ఆత్మహత్యకు పాల్పడిన ప్రతి వ్యక్తి కేసును కోర్ గ్రూపు క్షుణ్ణంగా పరిశీలిం చనున్నది. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా సంక్షేమ, వైద్య, అడ్మినిస్ట్రేటివ్ చర్యలు చేపట్టనున్నారు. సూసైడ్ కేసుల్లో జరుగుతున్న పరిణామాలను గుర్తించి, రిస్క్ ఫ్యాక్టర్లను పరిశీలించి, దానికి తగిన రీతిలో వ్యవస్థీకృత పరిష్కారాన్ని కోర్ గ్రూపు చూపనున్నది. రిపోర్టింగ్ హెడ్స్, సూపర్‌వైజరీ ఆఫీసర్లు కేసు విశ్లేషణ సమయంలో సహకరించనున్నారు. సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నట్లు సీఆర్పీఎఫ్ పేర్కొన్నది. సీఆర్పీఎఫ్ సూసైడ్లపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటో కేసు స్వీకరించింది. కేంద్ర హోంశాఖ, సీఆర్పీఎఫ్ డీజీ నుంచి రెండు వారాల్లోగా వివరణ కావాలని కోరింది.

# ఎస్ఐఆర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్




**న్యూఢిల్లీ:**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించడానికి ఎన్నికల సంఘానికి ధైర్యం, ఓటర్ల నుంచి బలమైన సహకారం రెండూ అవసరమని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ సహకారం వల్లే కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇతర దేశాల నుంచి గుర్తింపు పొందగలిగిందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌కు ఓటర్ల నుంచి సహకారం పుష్కలంగా లభించిందన్నారు. లఖ్‌నవూలో ఎన్నికల సంఘం నిర్వహించిన 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్, జుజ×చీజు' జరిగిన రెండో ప్రాంతీయ సదస్సులో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.'ఈసీకి ఓటర్ల నుంచి పూర్తి సహకారం లభించింది'"ఎస్ఐఆర్ నిర్వహణకు ఎన్నికల సంఘానికి ధైర్యం మాత్రమే కాదు. ఓటర్ల సహకారం కూడా అవసరం. ఎస్ఐఆర్ నిర్వహణకు ఈసీకి ఓటర్ల నుంచి ఆ సహకారం పుష్కలంగా లభించింది. అందుకే ప్రస్తుతం ఇతర దేశాలు భారత ఎన్నికల సంఘం వైపు చూస్తున్నాయి. ఈసీఐ నుంచి ఎంతో నేర్చుకుంటున్నాయి, ప్రశంసిస్తున్నాయి. అలాగే తమ దేశాల్లో కూడా ఇలాంటి ఎన్నికల విధానాలను అమలు చేయా లని భావిస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియలపై అవగాహనను పెంపొందించడానికి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ చాలా అవసరం."భారతదేశంలో ఎన్నికలు రాజ్యాంగం, చట్టం, కేంద్ర ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సూచనల ప్రకారం జరుగుతాయని జ్ఞానేశ్ కుమార్ వివరించారు. అలాగే అన్ని దశల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ప్రతినిధుల పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. దేశ ఎన్నికల విధానం, ప్రజాస్వామ్య విలువలు, ఓటర్ల నమోదు, పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు, అలాగే భారత ఎన్నికల సంఘం పాత్ర, పనితీరు గురించి విద్యార్థులు, యువ ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని జ్ఞానేశ్ కుమార్ నొక్కి చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో యువ ఓటర్ల నమ్మకం, అవగాహనతో కూడిన భాగస్వామ్యం ప్రజాస్వామ్య భవిష్యత్తుకు ఒక పెట్టుబడి అని జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకతతో కూడుకున్నదని తెలిపారు. లఖ్‌నవూ, ఉత్తర్‌ప్రదేశ్ ఓటర్లు చాలా చైతన్యవంతులని కొనియాడారు. అలాగే లఖ్‌నవూ నగరంతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. ఉన్నత విద్య కోసం ఐఐటీకి వెళ్లే ముందు తాను లఖ్‌నవూలోనే చదువుకున్నానని స్పష్టం చేశారు. చాలా కాలం తర్వాత ఉత్తర్‌ప్రదేశ్ ఓటర్లకు ఒక సందేశాన్ని అందించడానికి తాను లఖ్‌నవూకి తిరిగి వచ్చానని చెప్పారు. ఈవీలం గురించి ఏమన్నారంటే? ఈవీఎంలపైఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగాలకియలో పాల్గొంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది" అని జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.

# సీజేపీ ఆందోళన.. కమిటీ కూర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్.



**ఢిల్లీ:** జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనల్లో పోలీసులు బలప్రయోగంపై దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కూర్పుపై వివాదం నెలకొంది. జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీని పునర్వ్యవస్థీకరించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కమిటీ సభ్యుల ఎంపికపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని పిటిషనర్ల తరపు న్యాయవాదులు గోపాల్ శంకరనారా యణన్, ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తీసుకె ళ్లారు. విద్యార్థుల ఆందోళనల సమయంలో పోలీసుల బలప్రయోగం, దాడులపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ఈ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. అయితే కమిటీ కూర్పు నిష్పాక్షికంగా లేదన్న అనుమానాలు తమకు ఉన్నాయని, ప్రస్తుత కమిటీ స్థానంలో కొత్త కమిటీని నియమించాలని పిటిషనర్ల న్యాయవాదులు సీజేఐ ధర్మాసనాన్ని కోరారు. పిటిషనర్ల వాదనలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, సుప్రీంకోర్టు వేదికను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదన్నారు. కమిటీ ఏర్పాటు విషయంలో ప్రతి అంశాన్నీ సందేహించడం తగదని, అందుబాటులో ఉన్న అత్యుత్తమ నిపుణులతోనే కమిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పిటిషనర్ల తీరుపై సొలిసిటర్ జనరల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కోర్టు స్వయంగా ఏర్పాటు చేసిన కమిటీపైనే అనుమానాలు వ్యక్తం చేయడం దర్యాప్తు ప్రక్రియపై అనవసరమైన సందేహాలు రేకెత్తిస్తున్నాయని అభ్యంతరం తెలిపారు. కాగా, కమిటీపై పిటిషనర్లకు ఉన్న అనుమానాలను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తోసిపుచ్చారు. సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలోనే అది దర్యాప్తు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులను అందుబాటులో ఉన్న అత్యుత్తమ నిపుణుల నుంచే ఎంపిక చేశామని తెలిపారు. దాని పనితీరుపై సుప్రీంకోర్టుకు పూర్తి పర్యవేక్షణ ఉంటుందని, దర్యాప్తు నిష్పాక్షికంగా జరిగేలా చూస్తామని సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు, కమిటీ కూర్పును సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. కోర్టు స్వయంగా ఏర్పాటు చేసిన కమిటీపైనే అనుమానాలు వ్యక్తం చేయడం దర్యాప్తు ప్రక్రియపై అనవసరమైన సందేహాలు రేకెత్తిస్తున్నాయని అభ్యంతరం తెలిపారు. కాగా, కమిటీపై పిటిషనర్లకు ఉన్న అనుమానాలను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తోసిపుచ్చారు. ఈ అంశంపై త్వరలోనే విచారణ చేపడతామని ధర్మాసనం వెల్లడించింది. దీంతో జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీ భవిష్యత్తుపై ఉత్కంఠ నెలకొంది.

## ఇరాన్ యుద్ధం ముగిసినట్లేనా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్లాన్ ఏంటి



**ఇరాన్–అమెరికా:** యుద్ధం ప్రారంభమై ఆరు నెలలు గడిచింది. ఇప్పటికే అప్పుడప్పుడూ దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధం ముగిసిందని ట్రంప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగా ప్రకటన చేసేందుకు ట్రంప్ కార్యాలయం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇదే సమయంలో హార్ముజ్ జలసంధితోపాటు, మిడిల్ ఈస్ట్‌లో సైన్యాన్ని మోహరించాలని కూడా అమెరికా భావిస్తోంది. యుద్ధాన్ని ముగిసినట్లు ప్రకటించడం, సైన్యాన్ని మోహరించడం వంటి అంశాలపై ట్రంప్ కార్యాలయం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ విషయంలో అధికారిక ప్రకటన ఏమీ వెలువడలేదు. మరోవైపు.. మిడిల్ ఈస్ట్‌లో భారీగా అమెరికా సైన్యాన్ని మోహరించాలని ఆ దేశ రక్షణ శాఖ సెక్రెటరీ పీట్ హెగ్సెత్ ఆదేశించారు. గత ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. చమురు సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దీంతో ట్రంప్ సర్కార్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఈ నేపథ్యంలో అవసరమైతే ఇరాన్‌తో కుదుర్చుకోవాలని భావించిన అణు ఒప్పందాన్ని కూడా రద్దు చేసుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనికి బదులుగా హార్ముజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా తెరవాలని ట్రంప్ కోరనున్నటు తెలుస్తోంది. ఈ విషయంలో ఇంకా ట్రంప్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## కెన్యాలో హెలికాప్టర్ కూలి ఈక్వెడార్ ఇంటెలిజెన్స్ చీఫ్‌తో సహా ఏడుగురు మృతి

**కెన్యా:** కెన్యాలోని సంబురు కౌంటీలో బుధవారం జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఈక్వెడార్ ఇంటెలిజెన్స్ చీఫ్ మిచెల్ సెన్సి-కాంటుగి, ఆయన భార్య స్టెఫానీ హోలిహాన్ తో సహా ఒక అమెరికన్ మీడియా ఎగ్జిక్యూటివ్, నలుగురు ఇతర అమెరికన్లతో సహా మొత్తం ఏడుగురు మరణించారు. లోయిసాబాలోని ఒక వన్యప్రాణి సంరక్షణ కేంద్రం నుంచి ఇవాసో నైరో నదికి హెలికాప్టర్ విహారయాత్రకు వెళుతుండగా ఉదయం 9:13 గంటలకు ఈ ప్రమాదం సంభవించిందని కెన్యా పౌర విమానయాన అథారిటీ ) తెలిపింది. హెలికాప్టర్ ప్రమాదంలో మిచెల్ సెన్సి-కాంటుగి మరణించినట్లు ఈక్వెడార్ మాజీ అధ్యక్షుడు గిల్లెర్మో లాసో పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తరపున అధ్యక్షుడి కార్యాలయం నివాళులర్పించింది. అమెరికా మీడియా కథనం ప్రకారం ఈ ప్రమాదంలో మరణించిన అమెరికన్లలో మయామి రెస్టారెంట్ యజమాని రోజర్ డువార్టే కూడా ఉన్నారు. కాగా, కెన్యాలో హెలికాప్టర్ ప్రమాదాలు తరుచుగా జరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. 2026 ఫిబ్రవరిలో రిఫ్ట్ వ్యాలీలోని నంది కౌంటీలో జరిగిన ఒక హెలికాప్టర్ ప్రమాదంలో పార్లమెంట్ సభ్యునితో సహా ఆరుగురు మరణించారు. అలాగే 2024లో దేశ పశ్చిమ ప్రాంతంలో 11 మందితో ప్రయాణిస్తున్న ఆర్మీ హెలికాప్టర్ కూలిపోవడంతో కేవలం ఇద్దరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. సైనిక అధిపతి జనరల్ ఫ్రాన్సిస్ ఒమోండి ఒగొల్లా మరణించారు. జూన్ 2021లో, రాజధాని నైరోబీ సమీపంలో ల్యాండింగ్ అవుతుండగా వారి హెలికాప్టర్ కూలిపోవడంతో కనీసం 10 మంది సైనికులు మరణించిన విషయం తెలిసిందే.

# తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు



**చెన్నై:**తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఎన్నికల్లో కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన ఓట్ల కౌంటింగ్‌పై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టేసింది. పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని చీఫ్ జస్టిస్ ఎస్ఏ ధర్మాధికారి, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో స్టాలిన్‌కు 74,202 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి టీవీకే పార్టీకి చెందిన వీఎస్ బాబు 82,997 ఓట్లతో విజయం సాధించారు. ఫలితాలపై సందేహాలు వ్యక్తం చేసిన డీఎంకే అధినేత మే7 ఈవీఎంల బర్న్ మెమరీ, మైక్రోకంట్రోలర్ పరిశీలను దరఖాస్తు చేసుకున్నారు. జులై 29న జరిగిన పరిశీలన సందర్భంగా కొన్ని ఈవీఎంలు పనిచేయక చెన్నైపోవడాన్ని స్టాలిన్ గుర్తించారని ఆయన తరఫు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ పేర్కొన్నారు. నిజానిజాలు తెలుసుకునేందుకు నియోజకవర్గంలోని 100 శాతం వీవీప్యాట్‌లను మళ్లీ పరిశీలించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ తరఫున సీనియర్ అడ్వకేట్స్ న్యాయవాదులు జీ రాజగోపాల్, దామా శేషాద్రినాయుడు హాజరయ్యారు. వారు తమ వాదనలు వినిపిస్తూ ఎన్నికల కౌంటింగ్‌పై అభ్యంతరాలను ఈసీఐకి పిటిషన్ ద్వారానే పరిష్కరించాలని చెప్పారు. ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం ఈ పిటిషన్‌ను కొనసాగించే అవకాశం లేదని అన్నారు. ఈ కేసులో ఇటీవలే వాదనలు ముగిశాయి. తాజాగా మద్రాస్ హైకోర్టు మాజీ సీఎం స్టాలిన్ పిటిషన్‌ను కొట్టేసింది.